# రాయచోటి వెన్నుపోటు కార్యక్రమంలో జన జాతర



రాయచోటిలో వెన్నుపోటు దినం సూపర్ సక్సెస్

**రాయచోటి, జూన్ 04: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయ్యింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవం లో జనగర్జన. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛంధంగా తరలి వచ్చిన వేలాది మంది ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు సూపర్ సిక్స్ వెన్నుపోటు ఫిక్స్.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పైప్రచారం. అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క పథకమూ అమలు చేయని వైనంలి ఓటు వేసిన ప్రజానీకానికి వెన్నుపోటు.ఎన్నికల హామీలను నెరవేర్చేదాకా పోరాటంఆగదు.మోసపూరిత హామీలతో ప్రజలను నిలువునా ముంచిన కూటమిప్రభుత్వం.కూటమి ప్రభుత్వంపై నిరసన గళంతో సమరకేతనం ఎగురవేద్దాం హామీల అమలుకు ఉక్కు పిడికిలి బిగిద్దాం.నిరసనలతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి.రైతులకు అందని సుఖీభవ. యువతకు భ్రాంతిగా మారిన నిరుద్యోగ భృతిలి ఉచిత బస్సు తుస్సు..లిఆడబిడ్డలకు అన్యాయం..జగన్ పాలనలో తలుపు తట్టిన సంక్షేమం.ప్రజల గళమై. సమరదళమైన రాయచోటి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి శ్రేణులు.అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో కలెక్టరేట్ వద్ద కదంతొక్కిన వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు కూటమి పాలనను ఎండగడుతూ వైఎస్ ఆర్ సిపి ఆధ్వర్యంలో భారీ శాంతియుత ర్యాలీకూటమి ప్రభత్వ ఏడాది పాలన అట్టర్ ఫ్లాప్. నియోజక వర్గ ప్రజల పెదవి విరుపు.రాయచోటిలో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవం సూపర్ సక్సెస్.పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్ పి టిసి గొర్ల ఉపేంద్రా రెడ్డి,మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిపి గడికోట జనార్ధన రెడ్డి, జెడ్ పి టిసి మాసన వెంకట రమణ, వైస్ పిపి రవిశంకర్ రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, ఆవుల నాగభూషన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, రాయచోటి మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపిటిసి లు, నాయకులు,కార్యకర్తలుఅధికారం ఎలాగైనా దక్కించుకొవాలన్న అత్యాశతో గత సార్వత్రిక ఎన్నికలలో కూటమి పెద్దలు అమలు కాని హామీలు గుప్పించారు. ప్రజలను బుట్టలో వేసుకుని గద్దెనెక్కారు.అధికారం చేపట్టి ఏడాదైనా ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్ సహా ఇతర హామీలును అమలు చేయకుండా వంచించారు. కూటమి ప్రభుత్వ తీరుతో అన్ని రంగాలు,వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. విద్యార్థులు, మహిళలు, రైతులు,నిరుద్యోగులు ఇలా ప్రతి వర్గం ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అన్ని రంగాలు తిరోగమనంలో పయనిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయినా,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడాన్ని నిరసిస్తూ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోవైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు, కర్షకులు, మహిళలు కదంతొక్కారు.రాయఛోటిలోని కడప రింగ్ రోడ్డు అన్నమయ్య సర్కిల్ నుంచి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, తక్షణమే రైతులకు పెట్టుబడి సాయం రూ 20 వేలు విడుదలచేయాలని,పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ,ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, పెద్దఎత్తున నినాదాలతో కలెక్టరేట్ హోరెత్తింది. కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసనలు మిన్నంటాయి.కూటమి ప్రభుత్వానికి అన్నదాతల ఆక్రందన కనపడలేదా అని ప్రశించారు. ప్రజల గళమై .. ప్రజల తరపున రాయచోటి నియోజక వర్గపు వైఎస్ఆర్ సిపికార్యాకర్తలు, నాయకులు, శ్రేణులసమరదలమయ్యారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వైఎస్ఆర్ సిపి నేతలు వినతి పత్రం సమర్పించారు.

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. దగా చేస్తున్న కూటమి సర్కార్ పై నిరసన గళం:

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు:భూమా కిషోర్ రెడ్డి ఇంటి దగ్గర నుండి మండల ప్రజా పరిషత్ కార్యలయం వరకు వేలాదిగా భూమా అభిమానులతో:వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమంలో పాల్గొన్న భూమా కిషోర్ రెడ్డి :

## వల్లూరు సచివాలయానికి దిక్కు ఎవరు

మూడు రోజుల నుంచి సచివాలయం మూత

కౌతాళం ఉదయం న్యూస్:: మండలం వల్లూరు గ్రామంలో సచివాలయము మూడు రోజుల నుంచి తాళం వేసి ఉందని తీసే నాథుడు కారువయ్యారని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య మండిపడ్డారు. ప్రజలు బియ్యం కార్డులో పిల్లలను ఎక్కించుకోవడానికి సచివాలయం చుట్టూ ప్రజలు తిరుగుతున్న సమాధానం చెప్పే వాళ్ళు ఎవరూ లేరు అని వారన్నారు. ఈ సచివాలయం సిబ్బంది ఎవరు అజమాయసి కింద పనిచేస్తున్నారు. ఇప్పటికీ ఎవరికి తెలియకపోవడంతో ప్రజలు తికమకవుతూ చాలా అవస్థలు పడుతున్నారు. ప్రజలు ఎవరు ఏదైనా అడిగితే మాకు మీటింగ్ ఉంది ,మేము అక్కడికి పోయినా%శీ% ,ఇక్కడికి పోయినామని సమాధానం చెప్తున్నారు. తప్ప ప్రజల సమస్యలు తీర్చడానికి ఏ సచివాలయం సిబ్బంది కూడా సిద్ధంగా లేరని ఆయన అన్నారు.

ఇప్పటికైనా పై అధికారులు వెంటనే స్పందించి వల్లూరుకు సంబంధించిన సచివాలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య డిమాండ్ చేశారు.

# భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతాయని

జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన నూతన అర్ ఓ అర్-భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఈ జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రజలకు భూభారతి చట్టం అవగాహన కల్పించడం జరుగుతుందని మీ గ్రామాల్లో నిర్వహించిన తేదీన రెవెన్యూ సదస్సులు పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను అధికారులకు తెలిపి వారి సూచనల మేరకు అర్జీ అందించాలని తెలిపారు.

అనంతరం కలెక్టర్ స్వయంగా భూస్వాములకు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మర్పడగా నుండి గ్రామానికి వచ్చే బీటీ రోడ్ రిపేరు చేయవలసిందిగా, అలాగే జిల్లాలోని పలు రిజర్వాయర్ నుండి ఖమ్మంపల్లి చెరువులోకి నీటిని నింపడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ బీటీ రోడ్డు నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ ఈ ఈ తో మాట్లాడి పరిష్కరిస్తానని చెరువులు నీటినింపే ప్రక్రియ గురించి నీటిపారుదల శాఖలో అధికారులకు మాట్లాడి చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ సురేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత అలవాట్లు పక్కకెట్టి పనిచేయండి.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

అందరికీ అండగా ఉంటాఆపదలో ఆప్తుడిగా వస్తా.100 రోజుల అవగాహన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి మున్సిపాలిటీలో పనిచేసే అధికారులు సిబ్బంది అందరూ వారి వారి పాతా అలవాట్లను పక్కకు పెట్టి పట్టణాభివృద్ధి కోసం పని చేయాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి మునిసిపాలిటీలో నిర్వహించిన 100 రోజుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.వార్డు అధికారులుగా, మెప్మా ఆర్పీలుగా, జవాన్లుగా, మీరు నిరంతరం వనపర్తి పట్టణ ప్రజలకు అందించే సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వారిని అభినందించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి వనపర్తి జిల్లా కేంద్రం పై ఉందని త్వరితగతిన అభివృద్ధి చెందే వనపర్తి పట్టణాభివృద్ధిలో మీరందరూ భాగస్వాములు కావాలన్నారుగతంలో మీరు ఎలా పనిచేశారన్నది పక్కకు పెడితే నేటి నుంచి నిబద్ధతతో పనిచేయాలని, విధి నిర్వహణలో మీ దృష్టికి వచ్చే పొరపాట్లను నివృత్తి చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా ఓటర్ లిస్ట్ పై ప్రత్యేక దృష్టి సారించి నిజమైన పట్టణ ఓటర్లను గుర్తించి, డబల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించాలని ఆయన సూచించారు.పని విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారుకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సన్నిధిలో వైసిపి విష ప్రచారం...

### భక్తుల ముసుగులో బిఆర్ నాయుడు పై టార్గెట్

### బెడిసి కొడుతున్న రాజకీయ నాటకాలు

### తమ తప్పులు బయటపెడుతున్నందుకే వ్యూహాత్మకంగా టిటిడి పై విమర్శలు చేస్తున్న వైసిపి

**ఉదయం రాష్ట్ర ప్రతినిధి.**

రాష్ట్రవ్యాప్తంగా గత ఎన్నికల్లో చావుతప్పి కన్ను లొట్టపోయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై చంద్రబాబు చేసిన హిందూ మత వ్యతిరేక ముద్రను తొలగించుకునేందుకు హిందూ దేవాలయమైన తిరుమల క్షేత్రాన్ని టార్గెట్ చేస్తూ ప్రమాదకరమైన మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. కల్తీ నెయ్యి వాడకంతో గత ప్రభుత్వం తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డులో అభ్యంతరకరమైన అవశేషాలు ఉన్నాయని రుజువు చేయడం, అంతకంటే ముందు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో సైతం సతీ సమేతంగా పాల్గొనేందుకు ముఖ్యమంత్రి హోదాలో అప్పట్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి దూరంగా ఉండడం, తదితర కొన్ని అంశాలను నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు తెలివిగా వ్యవహరిస్తూ జగన్మోహన్ రెడ్డిని హిందూ మత వ్యతిరేకి గా ముద్ర వేసే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం టీటీడీ బోర్డు చైర్మన్ గా బి ఆర్ నాయుడు నియమితులు కావడం, ఆయన నీతి నిజాయితీగా వ్యవహరిస్తూ గత ప్రభుత్వం టిటిడిలో దోపిడీ చేసిన కోట్లాది రూపాయల నిధుల వ్యవహారాలను బయట పెట్టడం, సుమారు 1600 కోట్ల రూపాయల ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన నిధులు విడుదల కాకుండా ఆపించి, వైసీపీ నాయకుల కమిషన్ల వ్యవహారాన్ని బట్టబయలు చేయడం తదితర వ్యవహారాలన్నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా, తిరుపతిలోని మాజీ టీటీడీ చైర్మన్ గా పనిచేసిన వైసిపి నేతకు సైతం ఇబ్బందికరంగా తయారైంది. ఈ నేపథ్యంలో గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో టీటీడీలో అభివృద్ధి పనుల పేరిట కోట్లాది రూపాయలు కమిషన్ల రూపంలో కాజేయడం, టి డి ఆర్ బాండ్ల రూపంలో తిరుపతి రోడ్ల అభివృద్ధిలో సుమారు వందల కోట్ల రూపాయలు గోల్మాల్ జరగడం, భూ కుంభకోణాలకు పాల్పడడం, తదితర అంశాలన్నీ ఎక్కడ బయటపడి తాము కటకటాల పాలు అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందో..? ఏమోనని? ముందుగానే టీటీడీని అడ్డం పెట్టుకుని ఎదురుదాడి రాజకీయాలను చేస్తున్నట్లుగా అనేక సంఘటనలు ప్రత్యక్ష తార్కాణాలుగా బయటపడుతున్నాయి.

నిన్నటి రోజున తిరుమల క్యూ లైన్ లో భక్తుల ముసుగులో వైసిపి నేతలు చేసిన టిటిడి వ్యతిరేక నినాదాలు ఒక విధంగా ధార్మిక సంస్థ ప్రతిష్టను కావాలనే పనిగట్టుకుని దిగజార్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా అర్థమవుతుంది. కాకినాడకు చెందిన అక్షారావు అనే భక్తుడు శ్రీవారి దర్శనం కోసం క్యూ లైన్ లో ప్రవేశించి కనీసం అర్ధగంట సమయం కూడా కాకుండానే టీటీడీ చైర్మన్ డౌన్డౌన్ అంటూ భక్తులకు సౌకర్యాలు కల్పించాలి.. కనీసం పాలు కూడా ఇవ్వడం లేదు.. అంటూ తన తోటి ఉన్న భక్తులను రెచ్చగొట్టి మరి చేతులు పైకెత్తి నినాదాలు చేయమంటూ ప్రోత్సహించి దాన్ని వైసిపి నేతల ద్వారానే వీడియో తీయించి సోషల్ మీడియాలో వైరల్ చేయడం టీటీడీ ప్రతిష్టను ఒక ప్రణాళిక బద్ధంగా పరువు తీసేలా వ్యవహరించడం పై రాష్ట్ర ప్రభుత్వం కూడా చాలా సీరియస్ గానే స్పందించింది. ఇదే భక్తుడు చివరకు స్వామివారి దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు వచ్చిన తర్వాత తాను పొరపాటు చేశాను అంటూ.. తనకు జ్వరం వచ్చినందున.. ఏదో అలా ఫ్రెస్టేషన్లో మాట్లాడాను.. అనవసరంగా ఎంతో పెద్ద మనిషి అయినా టిటిడి చైర్మన్ పై అనవసరంగా నోరు జారాను.. టీటీడీ సౌకర్యాలు అన్ని బాగున్నాయి. స్వామివారి దర్శనం కూడా చాలా బాగా అయింది.. జరిగిన దానికి క్షమాపణ చెబుతున్నాను. ఇంకెప్పుడు ఇలా జరగదు అంటూ బహిరంగంగా క్షమాపణలు చెప్పడం జరిగింది. ఈలోగా జరిగిన పరిస్థితులు అసలు ఆ భక్తుడు ఎందుకలా అనవసరంగా రెచ్చిపోయాడు అనే దిశగా టిటిడి పరిశోధన మొదలుపెట్టి, అతను వాస్తవంగా వైసిపి కార్యకర్త అనే విషయాన్ని కాకినాడలో వెలుగు చూపించి, మొత్తం వ్యవహారాన్ని వేలికితీయడంతో సంబంధిత వైసిపి కార్యకర్త తన తప్పు ఒప్పుకోక క్షమాపణలు కోరక తప్పలేదు.

అసలు తిరుమల లో ఉన్న ది ఏడుకొండలే కాదు మూడు కొండలు మాత్రమే అని గతంలోనే వివాదాస్పదమైనటువంటి జీవోలు జారీ చేసిన వైసిపి నేతలు.. టీటీడీ గోశాలలో గోవులు చనిపోతున్నాయని తమ హయాంలోనే జరిగిన తప్పులను ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలోనే జరిగినట్లుగా.. పనిగట్టుకుని తిరుమల పైనే ఎందుకింత దుష్ప్రచారాలు చేస్తున్నారో తనకు తెలుసని ఇలాంటి వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని తిప్పి కొట్టగలిగే సామర్థ్యం తనకు ఉందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతుండడం టిటిడి పై ఆయనకున్న పట్టు ఎలాంటిదో.. పరిపాలన పై ఉన్న అవగాహన ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు.

క్యూలైన్లో భక్తుల ముసుగులో వైసీపీ చేసిన విష ప్రచారాన్ని కేవలం గంటల వ్యవధిలోనే అడ్డుకట్ట వేసి వాస్తవాలను వెలికి తీసి చాకచక్యంగా వ్యవహరించిన టీటీడీ అధికారులు తదుపరి దిద్దుబాటు చర్యలు కూడా చేపట్టారు. వాస్తవానికి కూటమి ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్ గా బిఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టగానే, క్యూలైన్లో అనే కాకుండా అన్నదానం భవనంలో కూడా భక్తులకు అన్న ప్రసాదాలు పాలు అన్నీ కూడా మంచి నాణ్యతతో రాజీ లేకుండా భక్తులకు అందించే విధానాన్ని విజయవంతంగా నడిపిస్తున్నారు. అన్నదానంలో అదనంగా భక్తులకు వడలను వడ్డించే కార్యక్రమాన్ని కూడా ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ హయాంలో క్యూ లైన్ లో భక్తులకు ఈ స్థాయిలో అన్న ప్రసాదాలను అందించే పరిస్థితి పై పునసమీక్షించి వృధా ఖర్చు అవుతుందని భావించి భక్తులకు అన్న ప్రసాదాన్ని క్యూ లైన్ లో అందించకుండా పరిమితం చేశారు. బి ఆర్ నాయుడు ఆ పరిస్థితి నుంచి సడలింపు ఇస్తూ భక్తుల కోసం ఎంత ఖర్చైనా పర్వాలేదు క్యూ లైన్ లో నిరంతరం ఆహార పదార్థాలు అన్న పానీయాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారంటే రాజకీయం కాక ఇంకేం అనుకోవాలి.

కొండపై ప్రక్షాళన పేరుతో ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి టిటిడిలో ప్రతి విభాగాన్ని గాడిన పెట్టే విధంగా అధికార వ్యవస్థను నడిపిస్తున్న బి ఆర్ నాయుడు ఇప్పటికే విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని సామాన్య భక్తులకు అనుగుణంగా మార్పు చేసి వారికి స్వామి వారి దర్శనాన్ని మరింత ఎక్కువ సమయాన్ని కేటాయించేలా మార్పులు చేశారు. విఐపి ల అతిథి భవనాలన్నింటికీ భగవంతుడి పేర్లు మాత్రమే ఉండాలని నిర్ణయం తీసుకొని అమలు చేశారు. టీటీడీలోని 44 విభాగాలను ఒక్కొక్కటిగా సమీక్షిస్తూ వాటిని అత్యుత్తమ సేవలకు నిలయంగా ఉండేలా మార్పు చేస్తూ టీటీడీ నిధులను ఏమాత్రం దుబారా కాకుండా ధార్మిక సంస్థ ప్రతిష్టను ఇనుమడించేలాగా దృష్టి సారించిన బి ఆర్ నాయుడు ప్రతిపక్షం అయిన వైసిపి నుండి ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితితో పాటు స్వపక్షమైన మీడియా, టిటిడిలో కూడా ఏర్పడుతున్న అనుకూల శత్రువుల వ్యవహారాలతో జాగ్రత్తగా పోరాడాల్సిన అవసరం కనిపిస్తోంది.

# పీడా విరగడై ఏడాది

సుపరిపాలన ఏడాది అయిన సందర్భంగా ఘనంగా వేడుకలు



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్ళగడ్డ: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య గారి ఆధ్వర్యంలోజనసేన వీర మహిళలు చీడపీడలన్నీ తొలగిపోయి భోగి పండుగను తలపించే రోజు అని రంగవల్లులతో సంబరాలు చేసుకున్నారు, రంగవల్లులు (ముగ్గుల) కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల స్వేచ్ఛను హరించి భయభ్రాంతులకు గురిచేసి వారు ఎవరైనా రాక్షసులతో సమానం. వైసీపీ రాక్షస నాయకులను ఇంటికి పంపిన రోజు అందుకే వేడుకలు జరుపుకుంటున్నామని తెలియజేశారు..ప్రజల పీడలను తొలగించి రోజుగ భోగి, అధికారంలోని వచ్చినప్పటి నుంచి సంబరాలు చేసుకునే సంక్రాంతి, పేదల జీవితాల్లో వెలుగు నింపే దీపావళి అన్ని ఒకేరోజుగా ఈరోజు జరుపకున్నాం...కల్తీ మద్యంతో చావులకు, మైనింగ్ అక్రమ తవ్వకాలకు, రౌడీ ఎమ్మెల్యేలకు భగవంతుని దోపిడీ చేస్తున్న నాయకులకు అంత స్థలాలపై దస్తావేజులపై తమ ఫోటోలు వేసుకున్న అగంతుకులకు చమర గీతం పాడిన రోజు..కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఈరోజు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని నిదర్శనంగా ప్రజల జీవితాల్లో సంక్రాంతి మొదలైంది అనే విధంగా...సంక్రాంతి వాతావరణాన్ని తీసుకువస్తూ అన్ని ముంగిళ్ళలో వీరమహిళలు రంగోలిలో పాల్గొన్నారు.సాయంత్రం నాలుగు రోడ్ల సర్కిల్ నందు అభివృద్ధి లేక అల్లాడుతున్న ఆంధ్ర రాష్ట్రానికి దీపావళి మొదలైన రోజుగా బాణసంచా కాల్చి ఉత్సవాలు జరుపుకున్నారు.కూటమి సుపరిపాలన ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి అనే విధంగా ఈ రోజున కార్యక్రమం జరుపుకున్నామన్నారు.వైసీపీ నాయకత్వం చూస్తుంటే వెన్నుపోటు ఎవరికీ అనేది అర్థం కాలేదు , వారి అక్రమ సంపాదనకు నిజంగా ప్రజలు వెన్నుపోటు పొడిచారు.క్రిమినల్ సామ్రాజ్యాన్ని కూలదోశారు ప్రజలు, అభివృద్ధి ఒకవైపు, సంక్షేమ పథకాలు ఒకవైపు సమతవ్యం చేస్తూ కూటమి నాయకులు ముందుకు వెళ్తున్నాము.విలాసాలను దూరం పెట్టి ప్రజలకు సేవ చేసిన నాయకులను చరిత్రలో చూశాము. నేడు పవన్ కళ్యాణ్ గారిని చూస్తున్నాము, విలాసవంతమైన జీవితాన్ని వదిలి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతిరోజు శ్రమిస్తున్నారు.

